# ధర్మశాస్త్రము యొక్క పని

## The Function of the Law

**పాఠ్యోద్దేశము:** దేవుడు మోషేకు ధర్మశాస్త్రమును ఎందుకు ఇచ్చెనో మరియు ఇది తాత్కాలికమైనదిగా ఎందుకు ఉండెనో గ్రహించుట.

**లేఖనము:** రోమా 3:19,20; 7:1-13; గలతీ. 3:19-25.

### పాఠము

*ఆలాగైతే ధర్మశాస్త్రమెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతిక్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను; అది మధ్యవర్తిచేత దేవదూతల ద్వారా నియమింపబడెను.* *గలతీ. 3:19.*

ఈ పాఠములో గల ఒక ఉద్దేశము ఏమిటంటే ధర్మశాస్త్రము ఎందుకు ఇవ్వ బడినదో గ్రహించడము. ఈ ఉద్దేశాన్ని సంపూర్తి చేయుటకు, ఆయన మోషేకు ధర్మశాస్త్రమును ఇచ్చినప్పుడు దేవుడు చేసిన చర్యలను మనము తప్పక అభినందిం చవలెను. ఆ సమయములో మానవుడు జీవించుటకు సృజింపబడి యుండగా అతడ్ని వృద్ధి చేయుటకు దేవుడు అతని కొరకు ఏమి కలిగియున్నాడో మనము గ్రహించుదుము.

ఒక ధర్మశాస్త్రము యాజకత్వముపై ఆధారపడియుంటుంది అని హెబ్రీ గ్రంథకర్త నుండి మనము తెలుసుకొన్నాము; కాబట్టి, యాజకత్వము యొక్క మార్పు ఉన్నప్పుడు ధర్మశాస్త్రము యొక్క మార్పు ఉంటుంది (హెబ్రీ. 7:11,12). మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వబడిన సమయమునకు ముందు యాజకత్వము ఉండెను. యాజకత్వము అనునది మెల్కీసెదెకు యాజకత్వమైయున్నదని హెబ్రీ గ్రంథకర్త నుండి మనము తెలుసుకొన్నాము. మరియు అది అసాధ్యమైన జీవితము యొక్క శక్తి ప్రకారమై యుండెను (హెబ్రీ. 7:1-6,16). అంటే దీని అర్థమేమిటంటే యాజకుడు చనిపోలేదు. మెల్కీసెదెకు క్రమము తరువాత యేసు యాజకునిగా మారెను మరియు అసాధ్యమైన జీవితము యొక్క శక్తి ప్రకారము కూడా యేసు యాజకునిగా మారెను. ఆయన క్రైస్తవుల కొరకు దేవుని ప్రధానయాజకుడైయున్నాడు.

మన జీవితాలను ఆజ్ఞాపించగల నియమమును మనము "క్రీస్తునందు" కలిగియున్నాము (రోమా 8:2). మనము **జీవించవలసిన మార్గమును** ఇది వివరిస్తుంది. ఇది గాక మరి ఏ ఇతర మార్గమైనా జీవితమునకు సంబంధించి అతిక్రమమైనదిగా ఉంటుంది. "ఆదామునందు" జన్మించిన మానవుని స్వభావము ప్రారంభము నుండి మారలేదు. కాబట్టి జీవనియమము మార్చబడజాలదు. ఇది ఒక ఫలమును ఉత్పత్తి చేయుటకు సంబంధించిన స్వాభావిక నియమము వంటిది. అదే విధమైన భౌతిక స్వభావ నియమము మరియు మన ఆత్మ కొరకైన జీవ నియమము ఆదామునుండి మోషే వరకు జీవించిన వారికి చేసినట్లుగానే నేడు మన కొరకైన అభివృద్ధి గోచరమును వివరించును (రోమా 5:13).

కాబట్టి మన ప్రశ్నకు సమాధానముతో మనము సంక్షిప్తపరచగలము." మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వబడినప్పుడు ఏమి జరుగుచుండెను" అనునది క్రియాత్మకముగా మెల్కీసెదెకు యాజకత్వమైయుండెను. మరియు ధర్మశాస్త్రము జీవ నియమమై యుండెను (ఆది. 26:5). అంటే, మానవుడు తన స్వభావమును వృద్ధిచేసికొని సంతోషముగా నుండి చివరిగా దేవునితో నిత్యము కుమారునివలె ఉండుటకు దేవుడు మానవునికి ధర్మశాస్త్రమును ఇచ్చెను.

మెల్కీసెదెకు యాజకత్వము యొక్క క్రమము క్రింద అబ్రాహాము జీవించి మరణించెను (ఆది. 14:18-20). అతని జీవితకాలములోనే దేవుడు జాతుల (అన్యులు) నుండి అతడ్ని వేరుపరచెను. ఆయన అబ్రాహామును వారికి తండ్రిగా చేసి ఇశ్రాయేలు జనాంగమును వృద్ధి చేసెను (ఆది. 12:1-3; రోమా 9:1-5). వారు వాగ్దాన సంబంధులైన పిల్లలు (రోమా 9:8). విశ్వాసము చేత వారు నీతిమంతులుగా తీర్చబడిరి. పాపమును ఆరోపించని ధర్మశాస్త్రము చేత వారు జీవించిరి.

ఇప్పుడు క్రీస్తునందు మనం కలిగియున్న అనేక కృపా ఆశీర్వాదములు యూదులకు లేవు. ఇవి క్రైస్తవులకు సరియైన మానసిక వాతావరణమును ఇచ్చును. వారసత్వము మీద ఆధారపడిన వాగ్దానమువలె వారు ఈ ఆశీర్వాదములను కలిగియుండిరి. కాని ఆ సమయములో వారు వాటిని ఆనందించియుండలేదు (రోమా 4:13-17; హెబ్రీ. 11:39, 40). ఉదాహరణకు వారి కొరకు పనిచేయుచున్న విశ్వాస న్యాయమును వారు కలిగియుండిరి కాని యేసు రక్తమును కలిగియుండలేదు. వారు దేవునితో ఒక సంబంధమును కలిగియుండిరి కాని తాము పాపులమనే సంగతిని మరచిపోవుటకు వారు అనుమతింపబడి యుండలేదు. వారు తమ యొక్క అవమాన భరితమైన మనస్సాక్షితోనే జీవించిరి (హెబ్రీ. 10:1-3). జీవ నియమము చేత జీవించు కష్టసమయమును ఒక వ్యక్తి ఎలా కలిగియుండెనో మనము చూడగలము. మనము నేడు క్రీస్తునందు జీవించగలము. మనకొరకు అంతయు సవ్యముగా జరుగుచున్న కారణము చేత క్రీస్తు యొక్క పరిపక్వతలోనికి మనము వృద్ధి చేసుకోగలము.

అతిక్రమములను బట్టి మోషే ధర్మశాస్త్రము ఇవ్వబడినది (గలతీ. 3:19). ఏ ధర్మశాస్త్రమును వారు అతిక్రమించిరి? ఇది మెల్కీసెదెకు యాజకత్వక్రమము ప్రకారము దేవుడు ఆజ్ఞాపించిన అదే ధర్మశాస్త్రమైయుండెను. నిత్యజీవములో వలెనె ఇది మన స్వభావము యొక్క జీవమును ఉత్పత్తి చేయు ధర్మశాస్త్రమైయుండెను. ఆదాము నుండి మోషే వరకు జీవించిన చాలా మంది

ప్రజలు వారు వృద్ధియగుటకు తయారు చేయబడిన మార్గమును అతిక్రమించిరి. వారి జీవితముల నాణ్యతలో మరణ స్థితికి వారు దిగజారిపోయెను. వారి భౌతిక ఉనికి నుండి వారి ఆత్మ యొక్క జీవితము వేరు చేయబడునని వారు తెలుసుకొనలేకపోయెను (2 కొరింథీ. 4:16-18). వారు ఎందుకు సృజించబడిరో దానిని గూర్చిన సత్యమును కూడా వారు అడ్డుకొనిరి. అంతరంగ పురుషునిపై అధికారమును బాహ్యపురుషుడు పొందియుండెను. గలతీ. 5:19-26ను చదివితే మరణము మరియు జీవము యొక్క గుణాలను అర్థం చేసుకొనగలము.

మోషేకు దేవుడు ఎందుకు ధర్మశాస్త్రమును ఇచ్చెను? ఇశ్రాయేలును క్రీస్తునొద్దకు నడిపించుటకు ధర్మశాస్త్రము బాలశిక్షకుడాయెను. కాని ఇది క్రీస్తు రాక మునుపు జరిగింది. ధర్మశాస్త్రము క్రింద వారు భద్రపరచబడిరి. ధర్మశాస్త్రము నీతిని ఉత్పత్తి చేయలేకపోయెను. కాబట్టి అది జీవమును తెలియజేయలేదు (గలతీ. 3:21-24). ఎవరి ద్వారా మెస్సీయాను తీసుకువచ్చుటకు దేవుడు వాగ్దానము చేసెనో ఆ ప్రజలు జీవ నియమము నుండి మరియు ఆత్మీయ సంగతులనుండి చెదరిపోయిరి. భౌతిక అవసరతలతో తలపడు ధర్మశాస్త్రముతో బాలశిక్షకునిగా చేసిన దాని నుండి వారు చెదరిపోయిరి. దేవుని ప్రజలను ఆయనకు లెక్కఅప్పగించువారివలే చేయుటకును మరియు పాపమును గూర్చిన తెలివిని ఇచ్చుటకును ధర్మశాస్త్రము ఇవ్వబడినది (రోమా 3:19, 20).

జీవ నియమము యొక్క అతిక్రమము పెరుగునట్లుగా ధర్మశాస్త్రము వచ్చెను (రోమా 5:20). వారి జీవితములు కొరకైన ధర్మశాస్త్రము యొక్క అతిక్రమకారులుగా ఈ ప్రజలు ఉండిరి. కాని వారి సమస్యను గూర్చి జాగ్రత్త పడనివారుగా వారి ఆలోచనలో దేవుని నుండి బహుదూరమైపోయిరి. సందేహంలేదు, వారు సమస్యను కలిగియుండెనని వారికి తెలుసు; అయినప్పటికిని జీవ నియమము యొక్క పద్ధతులలో దానిని వారు గుర్తించలేనివారైరి. ప్రపంచము సమస్యలకొరకైన ఒక సమాధానము కోసం వెదుకుట కొనసాగించుచున్నది; అయినా సరే, సమస్యకు పేరు పెట్టలేకపోయిరి.

మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రములో ప్రత్యేకముగా రాతిపలకలపై వ్రాయబడిన భాగము పాపమునకు పేరు పెట్టెను కనుక ఎవరూ ఈ విషయమును పోగొట్టుకోలేరు. ఇది వారి పాపమును బయటకు తెచ్చి వారు ఉండవలసిన విధానములో వారుండ లేదను విషయమును తీవ్రంగా తెలియజెప్పెను. ఇది సమస్యను పరిష్కరించలేదు; వాస్తవానికి ఇది వారి సమస్యను మరింత పెంచి జీవ నియమమును మరింతగా అతిక్రమించుటకు కారణమాయెను. రోమా 7:7-11 చదువుము. ధర్మశాస్త్రము యొక్క అవసరత ప్రేమ చేత నెరవేర్చబడెను. దాని పరిపాలన క్రింద ఉన్న వారి యొక్క గుణములో ప్రేమను అది వృద్ధిచేయలేకపోయెను (రోమా 13:10). కాబట్టి ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారు ధర్మశాస్త్రము యొక్క అవసరతలను నెరవేర్చలేక పోయెను. ఎందుకంటె పౌలు వివరించినట్లుగా, వారు ఆత్మీయులు కారు (రోమా 7:14-20).

ధర్మశాస్త్రము వారిలో కొంతమందిని "క్రీస్తునందు" దేవుని నీతికి తీసుకువచ్చెను. ఇది నీతిని అడిగెను కాని ఇది మానవుని శరీరము యొక్క బలహీనతను బట్టి మానవాళిలో నీతిని ఉత్పత్తి చేయలేకపోయెను. క్రీస్తువలే అది కొంత మందికి బాలశిక్షకుడైయుండి నీతి కనుగొనునట్లుగా మరియు దానిని బట్టి జీవమును పొందుకొనునట్లుగా చేసెను (రోమా 10:4; గలతీ. 3:21).

ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, నీతిగలది మరియు మంచిది కాని ఇది క్రియా న్యాయమును బట్టి నీతిమంతులుగా ఉండుటకు వెదకిన ఇశ్రాయేలీయులకు ఒక సమస్యగా మారెను (3:27-31). శరీరములో ఉన్న మానవుడు నైతిక రీతిలో పూర్తిగా పాపమును ఆపలేడు. ధర్మశాస్త్రము పాపమును ఖండించెను. కాబట్టి, పాపిని కూడా ఖండించెను. అది పాపమునకు శక్తినిచ్చెను. మరియు పాపిని ఆత్మీయముగా మరణించిన స్థితిలో వదిలివేసెను (రోమా 7:8-12). ఇందువలననే మరణ కారణమగు పరిచర్య రాళ్లమీద చెక్కబడినదని తెలియజేయబడెను (2 కొరింథీ. 3:7).

అయినప్పటికినీ, ఈ పరిస్థితిలో, ఆత్మీయ జీవ నియమములోనికి తిరిగి వెళ్ళు టకు పాపికి నడిపింపు అవసరము. బాలశిక్షకుని సేవను ధర్మశాస్త్రము అనుగ్రహించెను. ఇప్పుడు క్రీస్తు వచ్చెను. మనకు అట్టి సేవ అవసరము లేదు (గలతీ. 3:25)

మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము "ఆదామునందు" సమస్యలలో ఒక సమస్యయై యుండెను మోషే ధర్మశాస్త్రము వంటి ధర్మశాస్త్రమంతటినుండి క్రైస్తవులు విడిపించబడ్డారు (1 కొరింథీ. 6:12; 10:23; 1 పేతురు 2:16, 17). క్రైస్తవులు ధర్మశాస్త్రము నుండి విడుదలపొందిరి అదే విధముగా మరియు అదే సమయములో ఆదామునందు ఇతర సమస్యలు నుండి మనము స్వేచ్ఛను పొందుకొనియుంటిమి. అంటే పాపము మరణము మరియు దేవుని ఉగ్రతలనుండి విడుదల పొందితిమి. మనము యేసుతో మరణించితిమి. మనము యేసుతో పాతిపెట్టబడితిమి మరియు దేవుడు మనలను జీవమునకు లేపాడు (యోహాను 5:24). దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రము నుండి మనము కలిగిన విడుదల ఉన్న చోట క్రీస్తులోనికి మనము తిరిగి జన్మించియున్నాము (రోమా 7:1-4). క్రీస్తునందు జీవము నిచ్చు ఆత్మనియమమును అనుసరించుటకు మనము విడుదల పొందియున్నాము.

## చర్చకోసం ప్రశ్నలు

1. మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వబడక ముందు మానవుడ్ని వృద్ధిచేయుటకు మానవుని కొరకు దేవుడు ఏమి కలిగియుండెను?

2. ధర్మశాస్త్రము నందు మార్పు ఉన్నప్పుడు మరొకదానిలో కూడా మార్పు ఉంటుంది ఏమిటది?
3. మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వబడక మునుపు ఉన్న యాజకత్వము ఏమైయుండెను?
4. మోషే ధర్మశాస్త్రమును పొందుకొనుటలో ఫలితమిచ్చిన అవమానముతో ప్రజలు అతిక్రమించిన ధర్మశాస్త్రము ఏమిటి?
5. హెబ్రీ. 7:16 వివరించుము.
6. మెల్కీసెదెకు యాజకత్వము మరియు ప్రస్తుత యాజకత్వము ఒకే ఉద్దేశాన్ని కలిగియుండెను, ఆ ఉద్దేశాన్ని చక్కగా పూర్తి చేయుటకు క్రైస్తవులు ఎందుకు ఆశించబడుచున్నారు?
7. ఇశ్రాయేలీయుల కొరకై మోషేకు ధర్మశాస్త్రము ఎందుకు ఇవ్వబడింది?
8. ధర్మశాస్త్రము అడుగువాటిలో కొన్నిటిని పేర్కొనుము.
9. అది అడుగు వాటిని అది పూర్తి చేయలేనిదిగా ఉన్నది, ఎందుకు?
10. బ్రహ్మాండమైన ఒక్క కదలికలో లోక రాజ్యంలో "ఆదామునందు" న్న ప్రజలపైకి వచ్చిన సమస్యలన్నిటి నుండి ఒక వ్యక్తి ఎలా విడిపించబడగలడు?